నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మెదక్

బుధవారం 8 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 8, 2023 | MEDAK | పేజీలు PAGES : 12




అందోల్: సమావేశానికి హాజరైన బూత్‌లెవల్ నాయకులు, కార్యకర్తలతో క్రాంతికిరణ్‌ను గెలిపించాలని ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి హరీశ్‌రావు

నిపుణ III

# పదికి పది గెలవాలి

## ఉమ్మడి మెదక్ జిల్లాలో క్లీన్‌స్వీప్ సాధించాలి

- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆ దిశగా కృషిచేయాలి
- లోకల్ బిడ్డ, అభివృద్ధిపై తపనున్నోడు క్రాంతికిరణ్
- కాంత్రిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- కాంగ్రెస్‌ను నమ్ముకుంటే రాష్ట్రాన్ని అమ్ముకుంటరు
- కాంగ్రెసోళ్ల మాటలింటే మోసపోతం గోసపడ్తం
- కాంగ్రెస్‌లో కుర్చీల కోసం కొట్లాట
- బీఆర్ఎస్‌లో అభివృద్ధి కోసం తండ్లాటా
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు
- అందోల్‌లో బూత్‌స్థాయి సమీక్షా సమావేశం

**ఉమ్మడి మెదక్ జిల్లాలోని** పది అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ గెలవడం ఖాయమని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. మంగళవారం అందోల్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ బూత్‌స్థాయి సమావేశం నిర్వహించారు. జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, సంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీరెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతితో కలిసి హాజరై మాట్లాడారు. అందోలు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్‌ను కార్యకర్తలు, ఓటర్లు భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. క్రాంతికిరణ్ స్థానికుడని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సేవచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌ను నమ్ముకుంటే రాష్ట్రాన్ని అమ్ముకుంటారని, అందుకు ప్రత్యక్ష సాక్ష్యం మన పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం ఉదాహరణ అన్నారు. కాంగ్రెసోళ్లు కుర్చీల కోసం కొట్లాడుతుంటే, అభివృద్ధి కోసం తండ్లాడుతున్నామన్నారు. *- అందోల్, నవంబర్ 7*



బీఆర్ఎస్ పార్టీ తరపున నామినేషన్ వేస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మెదక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, చెల్ల సుధాకర్, జావిద్‌హుస్సేన్

# కేసీఆర్ ఆశీస్సులతో అభివృద్ధిలో ముందుంచా..

8

## మీఆడబిడ్డలా ఆశీర్వదించండి

- అన్నిరంగాల్లో మెదక్‌ను మరింత అభివృద్ధి చేసుకుందాం..
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి
- నామినేషన్ దాఖలు చేసిన పద్మాదేవేందర్‌రెడ్డి
- మెదక్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ప్రజల నీరాజనం

**సీఎం కేసీఆర్ ఆశీస్సులతో** మెదక్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిలో ముందుంచానని, మీ ఆడబిడ్డలా నన్ను మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ తరపున ఆమె నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఏడుపాయల వనదుర్గామాత, స్వగ్రామం కోనాపూర్‌లోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మెదక్ రిటర్నింగ్ కార్యాలయంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, చెల్ల సుధాకర్, జావిద్‌హుస్సేన్‌తో కలిసి రెండుసెట్ల నామినేషన్లను దాఖలు చేశారు.

*– మెదక్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ)*

# దుబ్బాకను అన్నింటా అభివృద్ధి చేసుకుందాం

## మేలుచేసే పార్టీకి పట్టం కడితే మరింత అభివృద్ధి

- దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చాలా బాధాకరం
- చేగుంట ప్రచారంలో కొత్త పృథ్వీరెడ్డి
- ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

2



చేగుంటలో ప్రచారంలో దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి తనయుడు పృథ్వీరెడ్డి

## కేసీఆర్ బీమా..

### కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు

# ఇంటింటికీ ధీమా



చిట్కుల్‌లో మాట్లాడుతున్న నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి

**మీ ఆడబిడ్డగా ఆశీర్వదిస్తే** నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెల్లరేషన్ కార్డు ఉన్న ఇంటింటికీ కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్ గ్రామ శివారులో ఉన్న చాముండేశ్వరి ఆలయంలో అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండలంలోని చిట్కుల్, బద్రియ తండా, గుజిరి తండా, గౌతాపూర్, టోప్యతండా, గన్య తండా, చండూర్, చిలిపిచెడ్, శీలాంపల్లి, సోమక్కపేట, రాందాస్‌గూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. *– చిలిపిచెడ్, నవంబర్ 7*

- రైతుబంధు, రుణమాఫీని అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీనే
- తండాలను పంచాయతీలుగా మార్చింది సీఎం కేసీఆరే
- బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దు
- నియోజకవర్గంలోని మంజీరా నదిలో 14 చెక్‌డ్యామ్‌లు నిర్మించాం..
- నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి
- చిట్కుల్ చెక్‌డ్యామ్ చరిత్రలో ఉంటుంది
- 24 కరెంట్ కావాలంటే కారు గుర్తుకు ఓటేయాలి
- ఆడబిడ్డగా సునీతమ్మను ఆశీర్వదించండి: ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

8

# వందశాతం ఓటింగే లక్ష్యం

- కొత్త ఓటర్లు సత్తాచాటాలి
- ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలి: కలెక్టర్

3